# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 05 | 06.09.2025 | శనివారం | పేజీలు : 02




2లో..



# గణపతి కృప అందరిపై ఉండాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** హైదరాబాద్ నగర చరిత్రలో గడిచిన 71 సంవత్సరాలుగా ఎన్ని ఇబ్బందులు, కష్టాలొచ్చినా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవాలను జరుపుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం గణేశుడు సన్నిధిలో పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను ఒకసారి చేయడమే కష్టమవుతున్న ఈ కాలంలో ఎన్ని ఉపద్రవాలొచ్చినా తట్టుకుని నిలబడి నిర్వహిస్తున్న ఖైరతాబాద్ గణపతికి పోటీ లేదన్నారు. హైదరాబాద్‌లో 1 లక్షా 40 వేల విగ్రహాలను ప్రతిష్టించుకుని ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా నగరంలో పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖలు తోడ్పాటును అందిస్తున్నాయని చెప్పారు. అన్ని మతాలను గౌరవిస్తూ హైదరాబాద్ నగరం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్యాంక్‌బండ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, ప్రజలంతా భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.




## ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో

# లడ్డు రూ.25 వేలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విఘ్నేశ్వరుడి లడ్డుకు భారీ ధర వచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రియల్ వ్యాపారి మొగులూరు యాకయ్య గౌడ్ రూ.25 వేలకు పాట పాడి దక్కించుకున్నారు. లడ్డూను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆయనకు అందజేశారు. రాపాక సత్యనారాయణ, కుమారస్వామి, భాస్కర్ గౌడ్ రమేష్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.



## 7న సోమన్న ఆలయం మూసివేత

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా సెప్టెంబర్ 07 వ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మూసివేయనున్నారు. (ద్వారబంధనం చేసి) తిరిగి సెప్టెంబర్ 8న సోమవారం రోజున సంప్రోక్షణాది పూజ కార్యక్రమాల తర్వాత ఉదయం 07.30 గంటలకు భక్తులకు అర్జిత సేవలు,దర్శనానికి అనుమతించడం జరుగుతుందని ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# దేవాదులతో బీడు భూములు సస్యశ్యామలం

### – నవాబ్‌పేట రిజర్వాయర్ నుంచి నీటి విడుదల



పాలకుర్తి వాణి, జిల్లా ప్రతినిధి : స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల్ల కిరణ్ కుమార్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లింగాల ఘనపూర్ మండలం నమోపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్ గేట్లను ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఆనాడు దేవాదుల నిర్మాణం దేవతలకే సాధ్యం కాదని అన్నారు. ఈనాడు దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. రూ.1015 కోట్ల నిధులు మంజూరయ్యాయనీ ఎమ్మెల్యే తెలిపారు. దేవాదుల లేకపోతే జిల్లా ఎడారిగా మారేదని ముఖ్య నేతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, దేవాదుల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఈఈలు, ఆర్డీవోలు, తహసీల్దార్, ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## సేవలకు ప్రశంస..

ఎన్ఏఎస్‌లో దేశ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్క జనగామ జిల్లానే టాప్ 50 లో చోటు సంపాదించుకునేలా దిశా నిర్దేశం చేసినందుకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అవార్డు అందుకున్నారు.


*- పాలకుర్తి వాణి, జనగామ*





# గణనాథుడికి వీడ్కోలు









# పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

### బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్షా అని, కార్యకర్తలను కంటి రెప్పలుగా కాపాడుకుంటానని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. జనగాం జిల్లా పాలకుర్తి మండలం మంచుపుల గ్రామం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై, టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ గా చేరారు. పార్టీలు చేరిన వారికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానం పలికారు.



# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పేద మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జిఎస్టి భారాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల శాఖ అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులు వాడే పెన్సిల్లు, పెన్నులు, పుస్తకాలు అదేవిధంగా, పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లకు వాడుతున్న సిమెంటు, స్టీలు అదేవిధంగా మధ్యతరగతి ప్రజలు వాడే నిత్యవసరాల పైన జీఎస్టి భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. పార్లమెంటు లో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ చేసేందుకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలు రుణపడి ఉంటారని, నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసు అని వారు అనుభవించి వచ్చారన్నారు.



# సుధాకర్‌కు గుడివాడ చౌరస్తా లడ్డు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న పాలకుర్తిలోని గుడివాడ చౌరస్తా విగ్నేశ్వరుడి మహిమగల లడ్డూను హైదరాబాద్ కు చెందిన సుధాకర్ దంపతులు లక్కీ డ్రాలో కైవసం తీసుకున్నారు. ఎస్సై పవన్ కుమార్ డ్రా తీసి వారికి నేరుగా ఫోన్‌లో సమాచారం అందించారు. అనంతరం ఎస్ఐ తో పాటు కమిటీ అధ్యక్షుడు చారగుండ్ల శివ, సభ్యులు రేపాల అశోక్, రామకృష్ణ, వెంకట్రాజు తదితరులు విజేత దంపతులకు అందజేశారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph :**9866366702**, RNI: TGTEL/25/A2341